సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ
సోమవారం, మే 27, 2024
డిజిటల్



# ట్రాన్స్ జెండర్స్
2 లో..

# ఉపాధికి బాటలు

## ఆర్థిక స్వావలంబన.. స్వయం అభివృద్ధికి శ్రీకారం

- 6 మాసాల క్రితమే ప్రత్యేక ప్రణాళిక రూపకల్పన
- ప్రతిపాదనలకు శ్రీకారం
- త్వరలో పెట్రోల్ పంప్ ఏర్పాటుకు చర్యలు


రాష్ట్రంలోనే ప్రపథమంగా ట్రాన్స్ జెండర్ల ఆర్థిక స్వావలంబన.. స్వయం అభివృద్ధికి ప్రభుత్వం జనవరిలో ప్రతిపాదనలకు శ్రీకారం చుట్టింది. ఆర్థికంగా నిలదొక్కు కు నేందుకు.. ఆత్మవిశ్వాసం తో ముందుకు వెళ్లేందుకు మార్గం సుగమం అయింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పెట్రోల్ పంప్ త్వరలో ఏర్పాటు కానుంది.

తెలంగాణ ప్రభ (సిరిసిల్ల)

# పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం
3 లో..

కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి






# తప్పుడు కథనాలు నమ్మొద్దు

- కలెక్టర్ ఫొటోతో సోషల్ మీడియాలో
- +94755455869 గల ఫోన్ నంబర్ నుంచి వచ్చే మోసపూరిత వాట్సాప్ మేసేజ్‌లకు స్పందించొద్దు
- కలెక్టర్ అనురాగ్ జయంతి

జిల్లాలో వివిధ సోషల్ మీడియా మాధ్యమాల్లో తన పేరిట వచ్చే తప్పుడు కథనాలను, +94755455869 గల ఫోన్ నెంబర్ నుండి వచ్చే మోసపూరిత వాట్సాప్ మేసేజ్ లను జిల్లా అధికారులు,సిబ్బంది, ప్రజలు నమ్మవద్దని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లా కలెక్టర్ పేరిట మోసపూరిత మేసేజ్‌లు, పలు తప్పుడు కథనాలు, వాట్సాప్, ఫేస్ బుక్, వివిధ సోషల్ మీడియాల్లో ప్రచారం అవుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని స్పష్టం చేశారు. జిల్లా అధికారులు, ప్రజలు వీటిని ఎవరూ నమ్మవద్దని అలాగే ఈలాంటి మేసేజ్ లు సోషల్ మీడియాలో షేర్ చేయవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

- తెలంగాణ ప్రభ (సిరిసిల్ల)



## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 34 వ వార్డు లో ఇటీవల గుజ్జ శివ చనిపోయారు. ఈ విషాద వార్త తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ దార్ల కీర్తన సందీప్ ఆదివారం శివ కుటుంబ సభ్యులు మల్లవ్వను పరామర్శించి కుటుంబానికి సానుభూతి తెలిపారు. 50 కేజీలు బియ్యం అందజేశారు. కుటుంబానికి అవసరమైన సహాయం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.



## నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**తెలంగాణ ప్రభ (నర్సాపూర్) :** నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర మండల పరిధిలోని సాధుల నగర్ గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా అగ్రికల్ ఏవో ప్రతాప్ సీఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని రైతులు విత్తనాలు కొనేముందు జాగ్రత్తలు పాటించాలని వారు తెలిపారు ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినచో కఠిన చర్యలు తప్పవని వారు తెలిపారు రైతులకు ఇబ్బంది కలగకుండా తమ వంతు ఎల్లవేళలా కృషి చేస్తామని వారు అన్నారు ఫర్టిలైజర్ షాప్ వారు ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే తమకు సమాచారం ఇవ్వాలని వారు రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు వనరి గారి వీరేశం చెక్కల సత్తయ్య చెక్కల అంజనేయులు పొట్లచెరువు యాదయ్య రైతులు పాల్గొన్నారు.





## ఈదురు గాలులతో పడిపోయిన ఇంటి రేకులు

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండలం లోని జల్లా పల్లి ఫారం గ్రామంలో ఆదివారం నాడు ఈదురుగాలులు రావడంతో పకీరా, గోవింద్, బాబు నివాసముండే ఇంటి రేకులు ఈదురు గాలులతో పడిపోయాయని ఇంటి యజమానులు తెలిపారు. మా కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందజేసి ఇండ్లు నిర్మాణం చేసుకోటానికి ఇల్లు మంజూరు చేయాలని వారు ప్రభుత్వానికి కోరారు.

# ట్రాన్స్ జెండర్స్ ఉపాధికి బాటలు

- ఆర్థిక స్వావలంబన.. స్వయం అభివృద్ధికి శ్రీకారం
- 6 మాసాల క్రితమే ప్రత్యేక ప్రణాళిక రూపకల్పన ప్రతిపాదనలకు శ్రీకారం
- త్వరలో పెట్రోల్ పంప్ ఏర్పాటుకు చర్యలు



**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** రాష్ట్రంలోనే ప్రథమంగా ట్రాన్స్ జెండర్ల ఆర్థిక స్వావలంబన.. స్వయం అభివృద్ధికి ప్రభుత్వం జనవరిలో ప్రతిపాదనలకు శ్రీకారం చుట్టింది. ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు.. ఆత్మవిశ్వాసం తో ముందుకు వెళ్లేందుకు మార్గం సుగమం అయింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పెట్రోల్ పంప్ త్వరలో ఏర్పాటు కానుంది.

జిల్లాలోని ట్రాన్స్ జెండర్ లకు మంచి అవకాశాలు అందించేందుకు పెట్రోల్ పంప్ ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రూపొందించడం జరిగింది. అనంతరం ఫిబ్రవరి మాసంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టితో వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### వీ-హబ్‌తో ఒప్పందం..

ట్రాన్స్ జెండర్లకు సమాన అవకాశాల చట్టం ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా యంత్రాంగం కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు వారి సంక్షేమానికి కృషి చేస్తున్నది. జిల్లాలో ఇప్పటివరకు 25 మంది ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులు జారీ చేశారు. వారి స్వయం ఉపాధి కోసం వివిధ రకాల శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసేందుకు వీ-హబ్ తో ఒప్పందం చేసుకోవడం జరుగుతున్నది.

### పెట్రోల్ పంప్ ఏర్పాటుకు ఎన్ఓసీ

ట్రాన్స్ జెండర్లు సమాజంలో మంచి అవకాశాలతో జీవించేందుకు.. అలాగే పునరావాసం కోసం దీర్ఘకాలిక లక్ష్యంతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఒక పెట్రోల్ పంపు ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. దీనికి సంబంధించిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్.ఓ.సీ) ఇవ్వడం జరిగింది. ఇండియన్ ఆయిల్ కంపెనీ వారు ఇక్కడ పెట్రోల్ పంప్ ను మంజూరు చేశారు. ప్రస్తుతం జిల్లా కేంద్రం రెండో బైపాస్ లోని వైద్య కళాశాల ఎదురుగా ఉన్న వి.వింగ్ పార్కులో వీటికి సంబంధించిన నిర్మాణ కార్యక్రమాలు మొదలుపెట్టేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కలెక్టర్ అనురాగ్ జయంతి పర్యవేక్షణలో కార్యక్రమాలు చురుగ్గా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం నిర్మాణ దశలో ఈ కార్యక్రమాలు ఉన్నాయి.

### రూ. మూడు కోట్ల వ్యయం..

పెట్రోల్ పంపును దాదాపు రూ. మూడు కోట్ల వ్యయంతో నిర్మించబోతున్నారు. దీని నిర్మాణంతో ఈ పంప్ లో 15 మంది ట్రాన్స్ జెండర్ల కు ప్రత్యక్ష ఉపాధి లభించనుండగా, మరో పదిమందికి పరోక్షంగా ఉపాధి లభించే అవకాశాలు ఉన్నాయి. ఇందులో భాగంగా జిల్లాలోని ట్రాన్స్ జెండర్ల కు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పూజారి గౌతమి అవగాహన కార్యక్రమాలను ఇటీవల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించారు. పెట్రోల్ పంప్ నిర్వహణ పై ట్రాన్స్ జెండర్ల కు త్వరలో శిక్షణ కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ మేరకు జిల్లా సంక్షేమ అధికారి (నోడల్ ఆఫీసర్) లక్ష్మీరాజం ప్రణాళిక రూపొందిస్తున్నారు.

### చట్టం స్ఫూర్తితో ముందుకు వెళ్దాం

ట్రాన్స్ జెండర్ ల కోసం భారత ప్రభుత్వం తీసుకొచ్చిన సమాన అవకాశాల చట్టం 2019 ప్రకారం జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు జిల్లాలో పలు వినూత్న అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది.. వారి జెండర్ సెన్సిటివిటీని వారు ఆశించిన విధంగా నమోదు చేయడానికి వారి లింగ మార్పిడి విషయంలో ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం వారికి ఐడి కార్డులు ఇష్యూ చేస్తున్నాము. అలాగే వారికి శాశ్వత ఉపాధి కోసం జనవరి లో ప్రభుత్వం నుంచి వచ్చిన సూచనలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మార్గదర్శకత్వం లో వారిని శిక్షణకు కూడా పంపించడం జరుగుతుంది.

\- లక్ష్మీరాజం , జిల్లా సంక్షేమ అధికారి



### శాశ్వత ఉపాధికి మార్గం

జిల్లా అధికారులు మాకు ఉపాధి కల్పించేందుకు పెట్రోల్ పంప్ ఏర్పాటు చేస్తున్నారు. దీనిపై ఇటీవల సమావేశం నిర్వహించారు. మాకు శాశ్వతంగా పని దొరుకుతుంది. ఆర్థికంగా ఎంతో మేలు చేకూరుతుంది. దీనిని సద్వినియోగం చేసుకుంటాం.

\- బీ.మధుషా, సిరిసిల్ల



### ఆత్మవిశ్వాసంతో ముందుకు..

ఇండియన్ ఆయిల్ కంపెనీ ఆధ్వర్యంలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేయడంతో మేము ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు మంచి అవకాశం వచ్చింది. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లేందుకు మార్గం ఏర్పడింది. మిగితా ట్రాన్స్ జెండర్ల కు మేము మార్గదర్శకులుగా నిలుస్తాం.

\- పి.సుప్రియ, సిరిసిల్ల



## క్రీడలతో మానసిక ఉల్లాసం

### కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** దుండిగల్ మున్సిపాలిటీ, భౌరంపేట్ లోని ల్యాండ్ మార్క్-2 కాలనీ లో కాలనీ వాసులు నూతనంగా ఏర్పాటు చేసిన క్రికెట్ బాక్స్ ను ఆదివారం భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. పిల్లలు చిన్నతనం నుంచే విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.



# నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్‌రెడ్డి**



**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** జిల్లా వ్యాప్తంగా శనివారం కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే .మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా శనివారం కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. మండలాల వారిగా అధికారులు సర్వే చేసి పూర్తి వివరాలు ప్రభుత్వానికి నివేదించాలని కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలన నుంచి ప్రజలు మార్పు కోరుకున్నారని గుర్తు చేశారు. ప్రజల గురించి హేళనగా మాట్లాడడం మానుకోవాలని అన్నారు. ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీల అధ్యాపకులను విద్యార్థులను అవహేళన చేస్తూ మాట్లాడుతున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన అన్ని హామీలను ఆగస్టు లోగా పూర్తి చేస్తారని తెలిపారు. పదేళ్ల కాలంలో ఒక్కసారి కూడా డీఎస్సీ నోటిఫికేషన్ కూడా ఇవ్వని కేటీఆర్ మళ్లీ ప్రజలను మోసపుచ్చే మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. సిరిసిల్ల నియోజకవర్గంలో ఇప్పటికే ప్రభుత్వం గత బిఆర్ఎస్ ప్రభుత్వం కంటే రెండింతలు ఎక్కువగా ధాన్యం కొనుగోలు చేసిందని అన్నారు. దొడ్డు వడ్లకు బోనస్ ఇవ్వమని ప్రభుత్వం చెప్పలేదని సన్నవడ్లతో ప్రారంభించిందని అన్నారు సొంత నియోజకవర్గమైన సిరిసిల్ల కే ఏమి చేయలేని కేటీఆర్ రాష్ట్ర గురించి మాట్లాడడం హాస్యదంగా ఉందని అన్నారు. స్థానిక శాసనసభ్యులుగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ పరిస్థితులపై కనీసం ప్రభుత్వానికి నివేదించే బాధ్యతను కూడా మర్చిపోయారని గుర్తు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ జాతీయస్థాయిలో తీర్చి దిద్దుతామని తెలిపారు.సొంత నియోజకవర్గంలోని ఓట్లు కొనుక్కోవాల్సిన పరిస్థితి కేటీఆర్ కు వచ్చిందని అన్నారు. ఇప్పటికైనా కేటీఆర్ తన విజ్ఞతను మరిచి సీఎం రేవంత్ రెడ్డి పై విమర్శలు చేయడం మానుకోవాలని అన్నారు. సమావేశంలో పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, ఆకునూరి బాలరాజు, కత్తెర దేవదాస్, వైద్య శివప్రసాద్, గడ్డం నరసయ్య, అన్నల్ దాస్ భాను, పలువూరు నాయకులు పాల్గొన్నారు.

## బోధన్‌లో రేక్ ప్రారంభం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** నిజామాబాద్ జిల్లా బోధన్ లో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారు రైల్వే స్టేషన్ మాస్టర్ జోనల్ మేనేజర్ మనోజ్ కుమార్ జిల్లా మార్కెట్ కమిటీ ఆఫీసర్ మహేశ్వర్ రెడ్డి కొత్తపల్లి సహకార సంఘం అధ్యక్షుడు సునీల్ కుమార్ చౌదరి రేక్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ...రేక్ ప్రారంభించడంతో చుట్టుపక్కల ఉన్న సొసైటీలకు ఫర్టిలైజర్ డీలర్లకు రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. బోధన్ లో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారు రేక్ ప్రారంభించడంతతో బోధన్ ప్రాంత డీలర్లకు బోధన్ డివిజన్ లోని సహకార సంఘాల సోసైటీలకు దగ్గరగా ఉండడంతో ట్రాన్స్ పోర్ట్ ఛార్జ్ లు తగ్గుతాయన్నారు.ఈ కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా కొత్తపల్లి సహకార సంఘం అధ్యక్షులు డాక్టర్ సునీల్ కుమార్ చౌదరి మాట్లాడుతూ.... బోధన్ లో రైల్వే లైన్ రేక్ ద్వారా మొట్టమొదటిసారిగా అందుబాటులోకి తీసుకురావడంతో కోరమండల్ ఇంటర్నేషనల్ వారికి అభినందనలు తెలిపారు. ట్రాన్స్ పోర్ట్ చార్జీలు తగ్గటంతో డీలర్లకు సొసైటీలకు లాభం చేకూర్చే విధంగా కోరమండల్ ఇంటర్నేషనల్ వారు రేక్ ఏర్పాటు చేయడంతో హర్షం వ్యక్తం చేశారు. సహకార సంఘ సొసైటీలకు డీలర్లకు రైతులకు పర్టిలేజర్స్ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాయన్నారు.రైతులు చుట్టుపక్కల ఉన్న డీలర్లకు లాభాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రైల్వే స్టేషన్ మాస్టర్ కోరమండల్ జోనల్ మేనేజర్ మనోజ్ కుమార్ జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ మహేశ్వర్ రెడ్డి, కొత్తపల్లి సొసైటీ చైర్మన్ డాక్టర్ సునీల్ కుమార్ చౌదరి, బోధన్ అగ్రికల్చర్ ఆఫీసర్ సంతోష్ నిజామాబాద్ దీపక్ అగర్వాల్ ఓంకార్ డీలర్స్, బోధన్ శ్రీనివాస డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



### జాతీయ 108 అంబులెన్స్

## పైలెట్ల దినోత్సవం

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం నాడు 108 అంబులెన్స్ పైలెట్ల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా 108 జిల్లా మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ మరియు జిల్లాలోని అంబులెన్స్ పైలెట్లు కేక్ కట్ చేసుకుని సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో ప్రమాదానికి గురైన క్షతగాత్రులను, ఇతర కారణాల చేత అస్వస్థకు గురైన రోగుల సమాచారం అందుకున్న వెంటనే హుటాహుటిన గోల్డెన్ అవర్ లో ఆసుపత్రికి తరలించడం లో పైలెట్లు కీలక పాత్ర పోషిస్తున్నారని పైలెట్ సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. కార్యక్రమంలో 108 పైలెట్లు పెద్ది శ్రీనివాస్, బరిగే లక్ష్మణ్, నరేష్, చాణక్య, అనీల్, విక్రమ్, టెక్నీషియన్లు జలగం సత్యసాగర్, బుర్ర స్వాతి, ప్రశాంత్, ప్రవీణ్, 102 కెప్టెన్లు రాజశేఖర్, మన్సూర్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# కన్సల్టెన్సీ ముసుగులో మోసం!

- **వీసా ప్రాసెసింగ్ కోసం చెల్లించిన డబ్బులను తిరిగి ఇవ్వకపోగా బెదిరింపులకు పాల్పడుతున్న కన్సల్టెన్సీ సంస్థ సూత్రధారి పోట్లూరి వంశీ కృష్ణ**

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** కన్సల్టెన్సీ ముసుగులో అమాయక ప్రజలను ముంచేసిన ప్రామినెంట్ ఓవర్సీస్ సంస్థ కు చెందిన సూత్రధారి పోట్లూరి వంశీ కృష్ణ విదేశాలకు పంపిస్తాను అని ఆశచూపించి అమాయక ప్రజల నుంచి , ముఖ్యంగా మహిళల నుంచి లక్షలు కాజేసి మహిళలను వేధించి బెంగుళూరు కి ఉడాయించి, వారికి డబ్బుని తిరిగి ఇవ్వకుండా మానసికంగా వేధిస్తూ, బాధితుల ఇళ్ల వద్ద వారిని బెదిరించడానికి రెక్కీ వేస్తూ తీవ్ర చర్యలకు పాల్పడుతున్న పోట్లూరి వంశీ కృష్ణ కారణంగా ఎంతో మంది కష్టపడి సంపాదించిన డబ్బుని కోల్పోయి రోడ్డు న పడటం బాధితుల కుటుంబాలలో తీవ్ర కలతను కలిగించింది, ఒక పక్క డబ్బు నష్టం, ఒక పక్క ప్రాణ భయం తో బిక్కుబిక్కుమంటున్న బాధితులు 2023 సంవత్సరం లో హైదరాబాద్ లోని చైతన్యపురి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు, సిఐ మోసగాడు పోట్లూరి వంశీ కృష్ణ ను మందలించాక డబ్బుని తిరిగి ఇస్తాను అని మోసపూరిత మాటలు చెప్పి పరారీ అయ్యాడు. వీసా ప్రాసెసింగ్ కోసం చెల్లించిన డబ్బులను తిరిగి ఇవ్వకపోగా బెదిరింపులకు పాల్పడుతున్న పోట్లూరి వంశీ కృష్ణ వెనుక పెద్ద ముఠా ఉందని బాధితులు వాపోతున్నారు. ఇటీవల పోట్లూరి వంశీ కృష్ణ డబ్బులు తిరిగి ఇస్తాను అని బాధితులకు బాండ్ పేపర్ మీద సంతకాలు చేసి డబ్బులు ఇస్తాము అని ఆశ చూపించి తన ముఠా తో బాధితుల పై దాడి చేసేందుకు రెక్కివేశాడు , విషయం తెలుసుకున్న బాధితులు ప్రాణ భయం తో వారి నివాస ప్రాంతాన్ని మార్చుకున్న పరిసితి చూస్తే పోట్లూరి వంశీ కృష్ణ కిరాతక దందా కు అడ్డుకట్ట లేకుండా పోతుంది అని బాధితులు వాపోయారు.






भारतीय गैर न्यायिक
पचास रुपये
FIFTY RUPEES
रु.50
Rs.50
INDIA NON JUDICIAL
తెలంగాణ तेलंगाना TELANGANA
U 314538

To
Nayan Goud

I P. Vamshi Krishna S/O P. Rama Krishna, I have taken the amount from Mr. Nayan Goud and due to circumstances I could not able to return the amount on said timings, as discussed I promise to repay the amount of 50% (2,43,415) on 10th of May and the remaining amount of (2,43,415) by 18th of May, if I could not able to return the amount of on the said dates, I am ready to face the legal issues.

P. Vamshi Krishna



To,
The Inspector of police Chaitanyapuri PS,
Rachakonda

Sir,
Respected sir,
Subject :- Cheating case against Patluri Vamshi Krishna

Thanking you sir

Patluri Vamshi Krishna



## పౌల్ట్రీ ఫామ్ రైతుకు పరామర్శ

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** అకాల వర్షం వీదురుగాలుల వల్ల విద్యుత్ సరఫరాలోఅంతరాయం ఏర్పడడంతో ఎల్లారెడ్డిపేటలోనీ పౌల్ట్రీ రైతు సద్ది రాజిరెడ్డికి చెందిన కోళ్ల ఫామ్ లోని కోళ్లు వేడిని తట్టుకోలేక మూడు వేల కోళ్ళు చనిపోయాయి.సమాచారం తెలుసుకున్న ఎల్లారెడ్డిపేటప్యాక్స్ చైర్మెన్ గుండారం కృష్ణారెడ్డి కోళ్ల ఫామ్ ను ఆదివారం రోజు సందర్శించిరైతు రాజి రెడ్డి ని ఓదార్చి తగిన సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. రైతుకు మనో ధైర్యం కల్పించారు. సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి తోపాటు ఎలగందుల నర్సింలు, ఎలగందుల బాబులు పాల్గొన్నారు.



## ఘనంగా బండ్ల బోనాలు

**అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం బోనమెత్తిన పురుష విశ్వబ్రాహ్మణులు**

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** వర్షాలు సమృద్ధిగా కురవాలి చెరువు కుంటలు నిండాలి పాడిపంట పిల్లా జెల్లా ను సల్లంగా చూడాలని కోరుతూ ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బండ్ల బోనాల పండగ ఆదివారం ఘనంగా నిర్వహించారు. బండ్ల బోనాల సందర్భంగా గ్రామదేవతలైన పోచమ్మ , సార్గమ్మ, పెద్దమ్మ, మీదిప్యాట పోచమ్మ , నాయకమ్మ, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం వరకు అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం ఎల్లారెడ్డిపేట విశ్వబ్రాహ్మణ సంఘంలో సంఘం ఆద్వర్యంలో పసుపన్నం, బెల్లం అన్నం, పెరుగు అన్నం. వంటలు చేసి బోనం శుద్ధి చేసి బోనం అలంకరించి బోనం లో పెట్టి నలుగురు పురుషులు ఎత్తుకోవడం విశేషం వారిలో చందనం నిరంజన్ , చందనం గోపాల్ , తుమ్మనపల్లి సుధాకర్ , కాసార్ల స్వామి బోనం ఎత్తారు వారి తో పాటు కుమ్మరి సంఘం తరపున కుమ్మరులు కూడా మూడు రకాలుగా వంటలు చేసి బోనం శుద్ధి చేసి బోనం అలంకరించి కుమ్మరి సంఘం తరపున ఇద్దరు బస్వాపురం చంద్రం , దుంపేట ఆంజవ్వ బోనము ఎత్తి 40 ఎద్దుల బండ్లు ట్రాక్టర్ల ఎదుట ముందు వరుసలో గ్రామ దేవతలకు బోనం సమర్పించి గ్రామ ప్రధాన వీధుల గుండా పోచమ్మ గుడి నుంచి శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి చేరుకుంటారు , అక్కడినుండి సద్ది ముద్దుల వాడ ఆంజనేయ స్వామి గుడి అనంతరం బండ్ల బోనాల ఊరేగింపు ముగింపు పలుకుతారు. బండ్ల బోనాల ఊరేగింపులో మాజీ ఎంపీటీసీ సభ్యులు ఓగ్గు బాలరాజు యాదవ్ రైతు చర్చ మండలి అధ్యక్షులు గుండాడి వెంకట్ రెడ్డి, బండారి బాల్ రెడ్డి, గుండాడి రాంరెడ్డి, రావుల మల్లారెడ్డి , పారిపెల్లి రాంరెడ్డి , పారిపెల్లి సంజీవరెడ్డి , నేవూరి సత్తిరెడ్డి. నేవూరి బాలయ్య గారి గోపాల్ రెడ్డి , సందుపట్ల భగవంత రెడ్డి , గడ్డం జితేందర్ , వివిధ కులాలకు చెందిన గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

# ఆలూరు మైసమ్మ వద్ద ఆదిమానవులు ఆనవాళ్లు

- రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మల్కాపేట్ కనగర్తి శివారులో ఆలూరు మైసమ్మ వద్ద 'మెన్హార్'సమాధి
- కాలగర్భంలో కలిసిపోతున్న ఆది మానవులు జ్ఞాపకాలు..
- 'తెలంగాణ ప్రభ' ప్రత్యేకం..





మట్టిపొరల కింద ఎన్నో చారిత్రక పరిణామాలకు కేంద్ర బిందువుగా ,నిలిచిన ఆధారాలను నిక్షిప్తమై అప్పుడప్పుడు పలకరిస్తూ పోతుంటాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆదిమానవులకు సంబంధించిన రాతి చిత్రాలు, సమాధుల రూపంలో కనిపిస్తునే ఉన్నాయి. జిల్లాలోని మూలవాగు పరిసర ప్రాంతాల్లో గత చరిత్ర తాలూకు ఎన్నో అంశాలు వెలుగులోకి వచ్చాయి. కోన రావుపేట మండలం వట్టిమల్ల ప్రాంతంలో రాతి చిత్రాల తావు వెలుగు చూసిన విషయం తెలిసిందే .కొనరావు పేట మండలంలోని ధర్మారం శివారులో డోల్మన్ రాతి గూటి సమాధులు వెలుగు చూసిన విషయం తెలిసిందే. తాజాగా ఇదే మండలంలో ఆది మానవులకు సంబంధించి మరికొన్ని సమాధుల తావు వెలుగు చూసింది.

కోనరావుపేట మండలం మల్కాపేట్ గ్రామం నుండి కనగర్తి గ్రామానికి వెళుతున్న తోవ్వలో ఆలూరి మైసమ్మ ఆలయం ఉన్నచోట కనుమరుగైపోతున్న కొన్ని ఆదిమానవుల జ్ఞాపకాలు సమాధుల తావులు కనిపించాయి. తొలిసారిగా ఈ ప్రాంతంలో మెన్హర్(పెద్ద రాతియుగం) సమాధి ఆనవాళ్లు కనిపించడం జరిగింది. చుట్టూ రాళ్లు పేర్చి పొడవైన నిలువు రాయని నిలబెట్టి ఉండే ఈ తరహా సమాధులు పెద్ద రాతియుగం మెగాలితిక్ కాలంలో ఆనాటి ఆదిమానవులు నిర్మించేవారు. ప్రస్తుతం ఏనుగులు కట్టేసిబండగా స్థానికులు పిలుచుకుంటున్న నిలువు రాయి మెన్హెర్ సమాధిని పోలి ఉండడం గమనించవచ్చు. తొలిసారిగా ఈ ప్రాంతంలోనే కనిపించడం గమనార్హం.మెగాలితిక్ కాలానికి సంబంధించిన మరికొన్ని సమాధులు విస్తారంగా ఈ ప్రాంతంలో కనిపించాయి. వ్యవసాయం కోసం భూములను సాగు చేస్తున్న క్రమంలో సమాధులు పూర్తిగా ఆనవాళ్లను కోల్పోయాయి. వందల సంవత్సరాలు మానవ నాగరికత వికాసానికి సాంస్కృతిక వారసత్వానికి ఆనాటి ఆచార వ్యవహారాలను పట్టిచూపే సమాధులు పూర్తిగా ఆనవాళ్లను కోల్పోతున్న పరిస్థితి కనిపిస్తుంది. ఈ ప్రాంతాన్ని పురావస్తు శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే మరిన్ని అంశాలు తెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

(ముందుగా ఫొటోలు సమాచారం అందించిన కనగర్తి మిత్రుడు నవీన్‌కు, క్షేత్రస్థాయి పరిశీలన లో మల్కాపేట్ గ్రామానికి చెందిన వెంగలి నాగరాజు సహకారం మరువలేనిది. చారిత్రక సమాచారం కొత్త తెలంగాణ చరిత్ర బృందం కన్వీనర్ హరగోపాల్ సార్ అందించారు. అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు)



వ్యాసకర్త
అల్లే రమేష్
జర్నలిస్ట్, సిరిసిల్ల

# కందుకూరి వీరేశలింగం పంతులు ఆధునిక తెలుగు సాహిత్య పితామహుడు

## నేడు కందుకూరి వీరేశలింగం పంతులు వర్ధంతి



కందుకూరి వీరేశలింగం పంతులు – ఒకే ఒక్క పేరులో తెలుగు సాహిత్యం, సంఘ సంస్కరణ, హేతువాదం అనే మూడు రంగాల లోనూ విప్లవాత్మక మార్పులకు నాంది పలికిన మహనీయుడు. 1848 ఏప్రిల్ 16న తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో జన్మించిన వీరేశలింగం, తన యావజ్జీవితం సమాజ సేవ, సాహిత్య సృష్టికి అంకితం చేశారు.

### సాహిత్య సేవ

ఆధునిక తెలుగు సాహిత్య శాఖలకు పునాది వేసిన వ్యక్తిగా కీర్తి గడించారు. తెలుగులో మొదటి నవల, మొదటి నాటకం, మొదటి స్వీయ చరిత్ర, మొదటి విమర్శనాత్మక గ్రంథం వంటి అనేక రచనలకు రచయిత. "ఆంధ్ర పురాతత్వ చరిత్ర", "రాజశేఖర చరిత్ర", "కమలాక్షి", "మేనక", "సత్యరాజ పూర్వ దేశయాత్ర" వంటి ప్రసిద్ధ రచనలు రచించారు. తెలుగులో శతాబ్దాల తరబడి పాతుబడ్డ పురాణ, ఇతిహాసాలకు బదులుగా హేతువాద, శాస్త్రీయ దృక్పథాన్ని ప్రోత్సహించారు. "ఆంధ్ర భాషా సంజీవని", "వివేక చింతామణి" వంటి పత్రికల ద్వారా సాహిత్య చర్చలకు వేదిక కల్పించారు.

### సంఘ సంస్కరణ

స్త్రీ విద్య, వితంతు పునర్వివాహం, బాల్య వివాహ నిషేధం వంటి సామాజిక సంస్కరణలకు నాయకత్వం వహించారు.తన స్వగృహంలోనే మొదటి బాలికల పాఠశాలను స్థాపించి, సహవిద్యా విధానాన్ని ప్రోత్సహించారు."హితకారిణి" అనే సంస్థను స్థాపించి, ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జాతి వివక్ష, అంటరానితత్వం వంటి సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడారు.

### హేతువాదం

తెలుగులో హేతువాద సాహిత్యానికి పునాది వేసిన వ్యక్తిగా పరిగణించబడతారు. "బ్రహ్మ సమాజం" స్థాపనలో కీలక పాత్ర పోషించి, హేతువాద, శాస్త్రీయ దృక్పథాన్ని ప్రచారం చేశారు."ఆంధ్రజనతా విమర్శిని" పత్రిక ద్వారా మూఢనమ్మకాలను ఖండించి, విజ్ఞాన భావనలను పెంపొందించారు."గద్య తిక్కన" అనే బిరుదుతో సత్కరించబడ్డారు.తెలుగు సాహిత్యంలో "ఆధునిక యుగం" కు నాంది పలికిన మహనీయుడు. కందుకూరి వీరేశలింగం పంతులు తెలుగు సాహిత్యం సమాజంపై కన్నైన ముద్రవేశారు. ఆధునిక తెలుగు సాహితీ పితామహుడుగా ఆయన ఎప్పటికీ గుర్తించుకోబడతారు. కందుకూరి వీరేశలింగం పంతులు తెలుగు సాహిత్యానికి మరియు సమాజానికి రెండిటికీ అపారమైన సేవ చేశారు. ఆయన ఆలోచనలు రచనలు నేటికీ ప్రజలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి.



వ్యాసకర్త
పూసపాటి వేదాద్రి
కవి, సాహితీ విశ్లేషకులు
+91 9912 197 694